RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | సంపుటి : 3, సంచిక : 217 | శుక్రవారం జులై 25, 2025 | పేజీలు : 4 | వెల : రూ.3-00

## మట్వాడ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**



వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మట్వాడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ స్పెక్టర్‌గా కరుణాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2007 సంవత్సరం ఎస్సై బ్యాచ్ కు చెందిన కరుణాకర్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఎస్సైగా పని చేశారు. ఇన్స్ స్పెక్టర్ గా ఇంటెలిజెన్స్, సైబర్ క్రైం విభాగాల్లో పనిచేయడం పాటు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హన్మకొండ, మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు.

# కలెక్టర్లు బీ అలర్ట్

**- లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలి**

**- సీఎం రేవంత్ రెడ్డి**

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**



రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెరువులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లతో పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# పొంచి ఉన్న ప్రమాదం..!

**- భయాందోళనలో దళిత కుటుంబాలు**

**వేద న్యూస్, నల్లబెల్లి :**



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ ప్రమాదం ముప్పుగా మారింది. దండు మరియా, నాగెల్లి సౌందర్య, దండు సదయ్యలకు చెందిన ఇండ్లపై కరెంట్ స్తంభాల మధ్య ఉన్న తీగలు జారి, ఇండ్లకు అంటుకునే స్థితిలో వేలాడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల మధ్య, ఈ విద్యుత్ తీగలు మరింత క్రిందకు జారిపోవడంతో దళిత పేద కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయి. వర్షం వస్తే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకోవాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి దుర్ఘటనలు జరగకముందే, సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ తీగలను బిగించాలని, అలాగే ఇండ్లపై నుంచి వెళ్లే లైన్లను సురక్షితంగా తొలగించాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని మానవతా కోణంలో పరిగణనలోకి తీసుకుని, మండల జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



## బొగ్గు గనులను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**వేద న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా**


జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు బొగ్గు గనులను పరిశీలించారు. మేనేజర్, సేఫ్టీ అధికారుల పర్యావేక్షణలో ఫైవ్ ఇన్ క్లయిన్ బావి లోపలికి ప్రత్యక్షంగా దిగినారు. జిలాల్లో జరుగుతున్న మైనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు గని కార్మికుల సంక్షే మం, రక్షణ కోసం చేపడుతున్న చెర్యలను అధికారులు న్యాయమూర్తికి వివరించారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 29న జూ పార్కులో పులుల దినోత్సవం

**-"సేవ్ టైగెర్స్ - సేవ్ నేచర్", "రోల్ అండ్ ఇంపార్టెంస్ అఫ్ టైగర్ ఇన్ ఎన్ ఎకోసిస్టం" అంశాలపై ప్రతిభా పాఠవ పోటీలు**

**వేద న్యూస్, హనుమకొండ:**

ఈ నెల 29న అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని హంటర్ రోడ్డు, హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో హన్మకొండ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఔల్స్ ఎన్.జి.ఓ.) వరంగల్ వారు సంయుక్తంగా పులులపై అవగాహన, రక్షణకై ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆసక్తిగల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు "సేవ్ టైగెర్స్ - సేవ్ నేచర్", "రోల్ అండ్ ఇంపార్టెంస్ అఫ్ టైగర్ ఇన్ ఎన్ ఎకోసిస్టం" అంశాలపై వకృత్వం, వ్యాసరచన, చిత్రాలేఖనంపై ప్రతిభా పాఠవ పోటీలు ఉ.10:00 నుండి మ.12:00 వరకు జూపార్కులో నిర్వహించనున్నారు. ఇందుకోసం విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడానికి జూ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, శ్వేత, మొబైల్ నెం. 9642 421 300కు గాని లేదా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ జాయింట్ సెక్రటరీ, పిట్టల రవిబాబు, మొబైల్ నెం. 9849425271 కు ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవలసినిదిగా తెలియచేసారు. ప్రతిభను కనపరచిన విజేతలను అంతర్జాతీయ పులుల దినోత్సవం రోజున వేదికపైన ప్రకటించి గౌరవ అతిథులు చేతుల మీదుగా బహుమతుల ప్రదా నంతోపాటు మెరిట్ ధ్రువ పత్రాలను, పోటీలోపాల్గొన్న మిగతా విద్యార్థిని విద్యార్థులందరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందజేయనున్నారని ఒక ప్రకటనలో తెలియజేసారు.






## వర్షానికి కూలిన వృద్ధురాలి ఇల్లు

**వేద న్యూస్, కోనరావుపేట :**

కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన పులి మరియవ్వ అనే వృద్ధురాలి ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఆమె జీవితాన్ని అస్తవ్యస్తం చేశాయి. అధిక వయస్సులో ఒంటరిగా జీవించుకుంటున్న మరియవ్వ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే భాదలు నన్ను చీల్చి వేస్తున్నాయి. ఇప్పుడు ఇల్లు కూలిపోవడం వల్ల రాత్రికి రాత్రి దిక్కుతోచని స్థితిలో పడిపోయాను. ప్రభుత్వం కరుణ చూపి ఆదుకోవాలి అంటూ వాపోయింది. అదృష్టవశాత్తూ వర్షం కురుస్తున్న సమయంలో ఆమె ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం ఆమె పొరుగువారి ఇంట్లో తలదాచుకుంటోంది. చుట్టుపక్కల గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, "పేదలకు ఇలాంటి సమయంలో ప్రభుత్వం అండగా నిలబడాలి. మరియవ్వకు వెంటనే పునరావాసం కల్పించాలి" అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికార యంత్రాంగం స్పందించి తక్షణమే సహాయం అందించాలని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కారం చేసుకోవాలి

**వేద న్యూస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజు తెలిపారు. కోర్టుల్లో పెండింగులో వున్న కేసులను మధ్య వర్తిత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్. రమేష్ బాబు,సీనియర్ సివిల్‌జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు తెలిపారు. ఇందుకోసం తొంబై రోజుల పాటు మీడియేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వాహన ప్రమాద కేసులు, వైవాహిక సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ మరియు సివిల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చని న్యాయమూర్తులు తెలిపారు. పెద్దమొత్తంలో కేసులను పరిష్కారం చేయడమే లక్ష్యంగా న్యాయ వాదులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై నిఘా

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేల,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై,ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక మధ్యమలో (ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్,ఇతర సోషల్ మీడియా. వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని,సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం("సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్")ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని,జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24 గంటలు నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరించారు. సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించేపోస్టులపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్ కి మెసేజ్ రూపంలో పంపగలరన్నారు.

# జాగ్రత్తలే రక్షణ కవచం

**- ఆరోగ్యం పట్ల అప్రమత్తత అవసరం**

**- పొంచిన సీజనల్ డిసీజెస్, వైరల్ ఫీవర్ల ముప్పు**

**- వానాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలి**

**- అవగాహన, సమయానికి వైద్య సలహా వెరీ ఇంపార్టెంట్**

**వేద న్యూస్, జమ్మికుంట:**

ప్రస్తుత వానాకాలం సీజన్‌లో భారీ వర్షాల వల్ల వాతావరణం చల్లబడి ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే, ఇదే క్రమంలో ఆ చల్లదనం వెనక కొన్ని ఆరోగ్యపరమైన సమస్యల ముప్పు కూడా పొంచి ఉంది. ముఖ్యంగా సీజనల్ డిసీజెస్, వైరల్ ఫీవర్లు, నీటి మూలంగా వచ్చే వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే జబ్బులు పెరిగిపోతాయి. అయితే, ఆయా వ్యాధుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవడంతో పాటు అవగాహన కల్పించుకుని చిన్న చిన్న జాగ్రత్తలు వహిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలను ముందే అడ్డుకోవచ్చని ప్రముఖ వైద్యుడు, ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) హుజూరాబాద్-జమ్మికుంట శాఖ కార్యదర్శి, 'సంజీవని' ఆస్పత్రి వైద్యుడు ఎండీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఊడుగుల సురేశ్ వెల్లడించారు. ప్రజెంట్ వానాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలిపారు.

**అలా చేయడం డేంజర్**

ప్రస్తుత వానాకాలంలో తేమ (తడి) ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాల వల్ల వాతావరణం కూడా చల్లబడి ఉంటుంది. పరిసరాల్లో ఎక్కడ చూసినా నీరు నిలిచిపోయి



ఉంటుండటం గమనించొచ్చు. ఈ నీరు వల్ల దోమలు ఎక్కువగా పెరుగుతాయి. దీని వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటివి సాధారణంగా వచ్చే చాన్సెస్ ఉంటాయి. ఇకపోతే కొందరు కొందరు.. మిగతా 4వ పేజీలో..

# ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పరిసరాలు కోలాహలంగా మారాయి. బీఆర్ఎస్ యువ నేత నల్లమోతు సిద్దార్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి యువనేత నల్లమోతు సిద్దార్థ కేక్ కట్ చేశారు. కేటీఆర్ నిండు నూరేళ్లూ ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, మరెన్నో పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మగ్దూం పాషా,ఇలియాస్, మాజిద్, ధనావత్ బాలాజీ నాయక్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, పోకల రాజు, కట్ట మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బొగ్గు జానయ్య, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, ఐల వెంకన్న, పేరాల కృపాకర్రావు, గంధం సైదులు, కొత్త మర్రెడ్డి, శిరసనగండ్ల ఈశ్వర చారి, దైద వెంకటేష్, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీనారాయణ, అన్నపర్తి గంగాధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, తిరందాసు విష్ణు, అంజనరాజు, కనకయ్య, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధనమ్మ, స్వర్ణలత, బాచి, మీసాల జగదీష్, పీసీకే ప్రసాద్, లాలు అహ్మద్, కొండారపు బ్రదర్స్, నాగేంద్ర చారి,



గయాస్, పద్మశెట్టి కోటేశ్వరరావు, చిన్నం రమేష్ బాబు, అంజి, చిన్న, కోలా రామ స్వామి, బాలాజీ నాయక్, ముని, బల్లెం అయోధ్య, గంటా శ్రావణ్ రెడ్డి, గంగుల బిక్షం, గోపాలరావు, గౌరీ శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, నాగరత్నం, విక్టర్, బారెడ్డి అశోక్ రెడ్డి, సాయన్న, రవీందర్ నాయక్, దుర్గాప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, లింగరాజు, భీమ్లా నాయక్, జక్కా నాగేశ్వరరావు, ఎర్ర శ్రీను, బాల సత్యనారాయణ, హరిబాబు, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాము, రఫీ బాయ్, చందు యాదవ్, చింటూ, తిరుమలగిరి వజ్రం, నరేష్, కొంచెం రాజ్ కుమార్, శ్రీనాథ్, సాయి, సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, ఏసు, షేక్ ఫయాజ్ , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, నల్లబెల్లి :**

నల్లబెల్లి మండల కేంద్రంలోమాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ సారంగపాణి మండల అధ్యక్షుడు ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్లబెల్లి బస్టాండ్ సెంటర్లో బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి భారీ ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రవీణ్, కక్కర్ల శ్రీనివాస్, భానోత్ హరినాథ్ సింగ్, మాలోత్ ధనరాజ్, భూక్య బాలరాజ్, రామతీర్థం ఉపసర్పంచ్ ఎండి చాంద్ పాషా, రాజు, ఎండి సద్దాం, మాజీ సర్పంచ్ రాజారామ్, గోనె నరహరి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీవో 282ను వెంటనే రద్దు చేయాలి

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8గంటల పని స్థానంలో 10గంటలు పని చేయాలని తీసుకొచ్చిన జీఓ 282ను వెంటనే రద్దు చేసి 8గంటల పని దినాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ షాప్ వర్కర్స్ అండ్ బట్టలషాపు గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్డీఓ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లో సైంటిఫిక్గా, ఆరోగ్య రీత్య 8గంటల పని విధానం ఐఎల్ఓ తీర్మాణం మేరకు అమల్లో ఉందన్నారు. ఇప్పటికే కార్మికులు శ్రమ దోపిడికి గురవుతూ కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. షాప్ అండ్ ఎస్టాబ్లిష్ యాక్ట్ సంబంధించి 73 సంస్థల్లో పని చేసే కార్మికులకు జీఓ 282తో నష్టం జరుగుతుందన్నారు. పని గంటలు పెంచిన ప్రభుత్వం కనీస వేతనం రూ 24వేలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రభుత్వం ను ప్రశ్నించారు. పిల్లల చదువులకు స్టైఫండ్తో పాటు పీఎఫ్. ఇఎస్ఐ ఉన్న సంస్థల్లో గ్రూపు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం బీఆర్టియు ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లాత్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కందుల. వెంకన్న, ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకన్న ధర్నా నుద్దేశించి మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు జమాల్, మహమూద్, శివ, మహేష్, చక్రీ, మహిళా నాయకురాళ్లు వి.మంజుల, ఎం.డి. రేష్మాబేగం, సిహెచ్ శివ, జె.రేణుక, టి.చంద్రకళ, జి.పద్మ, సిహెచ్. శోభ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**వేద న్యూస్, వరంగల్ :**

బంగారు తెలంగాణ దిక్సూచి నేటి తరానికి మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి నేటి యువతకు ఆదర్శప్రాయుడు కల్వకుంట్ల తారక రామారావు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయడానికి ఉన్నతమైన పదవులలో రాణించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మాసూద్ అన్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా 36 వ డివిజన్లోని జ్యోతిబషు నగర్లో డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య ఆధ్వర్యంలో జరిగిన కెటిఆర్ 48 వ పుట్టినరోజు వేడుకలలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మాసూద్ హాజరై కేకును కట్ చేసి ప్రజలకు బిస్కెట్స్, కేక్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**

జిల్లాలో రానున్న మూడు రోజులు విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసర సమయంలో తప్ప బయట తిరగరాదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది కావున పరిమిత వేగంతో నడపాలని పేర్కొన్నారు.అతివేగం వల్ల వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండకూడదని తెలిపారు .అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పిల్లలను, వృద్ధులను ఒంటరిగా బయటకు పంపవద్దని చెప్పారు. జిల్లా పోలీసు శాఖ 24 గంటలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందిని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి కాల్ చేయాలని కోరారు.

# తండ్రికి తగ్గ తనయుడు



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి :**

నల్లమోతు సిద్దార్థ దిల్దార్ నేత అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కితాబిచ్చారు. బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థలో నాయకత్వ లక్షణాలు భేష్ అని కొనియాడారు. హైదారాబాద్లోని నందినగర్ నివాసంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావుతో పాటు ఆయన తనయుడు నల్లమోతు సిద్దార్థ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ నిండు నూరేళ్లూ ఆయుర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజా సేవలో నిరంతరం నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ ను అభినందించారు. ఆయన నిర్వర్తిస్తున్న సేవా కార్యక్రమాలను అద్వితీయమని అభినందించారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నల్లమోతు భాస్కర్ రావుతో కాసేపు రాజకీయ అంశాలపై చర్చించారు. నల్లమోతు సిద్దార్థ తండ్రికి తగ్గ తనయుడని కేటీఆర్ ప్రశంసించారు.

## శాయంపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, శాయంపేట:**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు శాయంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి , మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి , కార్యకర్తలు శాయంపేట మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ తెలంగాణ ప్రజలకు ఎంతో సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్,సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు,సవాసి రమేష్, లక్ష్మణ్, గంట



శ్యాంసుందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మొహిబుద్దిన్, మాజీ సర్పంచులు వలపదాస్ చంద్రమౌళి, పోతు రమణారెడ్డి, చింతనిప్పుల భద్రయ్య,గడిపే విజయ్, ధైనంపల్లి సుమన్, కొమ్ముల శివ, చెన్నబోయిన అజయ్, విద్యాసాగర్, నర్ర రాజు, అట్ల తిరుపతి, రంగు మహేందర్, కుసుమ రమేష్ , కోల మచ్చయ్య, రాజ మహమ్మద్, సదాశివరెడ్డి,ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్, వైద్యుల సాంబరెడ్డి, మస్కి సుమన్ ,నాగరాజు , రేణిగుంట్ల సంతోష్, ఎండి పాష, వినయ్, శ్రీను, సునీల్, శివ,మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

**- వరంగల్ కలెక్టర్ సత్య శారద**

**వేద న్యూస్, నల్లబెల్లి :**

గుండ్ల పహాడ్, రుద్రగూడెం, బొల్లోని పల్లె ప్రభుత్వ పాఠశాలల ను ఆకస్మికంగా సందర్శించి పిల్లల ఐక్యను పరిశీలించా రు. పిల్లల ఐక్యను పెంచేందుకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఓపెన్ చేసి పరిశీలిం చారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందడంతో పాటు నాణ్యమైన విద్య కోసం ఆకస్మికంగా తనిఖీ నూతనంగా ఏర్పాటు చేసిన గుండ్లపహాడ్ యూరియా సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా వాడకంపై రైతులకు సూచనలు అందజేశారు. యూరియా నిలువతో ఆరోగ్యానికి పంటలకు నష్టం వాటిల్లుతుంద



న్నారు. భూ సాంద్రత తగ్గకుండా ఉండేందుకు ఎకరాకు ఒక బస్తా యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఆర్డీవో తదితరులు పాల్గొన్నారు.

## కోడిగుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు కమిటీ



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. కోడిగుడ్ల సరఫరా టెండర్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని వెల్లడించారు. ప్రభుత్వ వసతి గృహాల నుండి కోడిగుడ్డుల ఇండెంట్ వివరాలు జిల్లా కలెక్టరేట్ కు సమర్పించాలని జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి నేరుగా సప్లయర్ కు అవసరమైన కోడిగుడ్ల ఇండెంట్ ను సమర్పించడంజరుగుతుందని, గత సంవత్సరం అడ్మిషన్లకు అదనముగా 10శాతం విద్యార్థుల సంఖ్యను పెంచి ఇండెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాములు ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, అర్హత, అనుభవం వారికి నిబంధనల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసే హక్కులు అందజేస్తామని, కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్లు ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ



**వేద న్యూస్, శాయంపేట:**

భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కీ.శే. పోరండ్ల వీర స్వామి జ్ఞాపకార్థం శాయంపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆకుతోట సమ్మిరెడ్డి, యువజన నాయకులు పోరండ్ల చరణ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పోరండ్ల సర్వేశం డప్పు కళాకారులకు డప్పులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మెన రమేష్, రేవూరి వెంకట్రాంరెడ్డి,గాజర్ల శ్రీనివాస్, చందా ప్రశాంత్, డప్పు కళాకారులు నోముల రవి, ఏకెళ్ళి రాజయ్య, మడికొండ కుమార్, కళ్లెపు సాంబయ్య, ఒడ్డెపల్లి రాజేందర్, దామెర జంపయ్య, దామెర కుమారస్వామి, పెండెల భద్రయ్య, మంద పోశయ్య, జన్ను కుమారస్వామి, కొయ్యడ విజయ్, ఏకెళ్ళి సందీప్, ఎనగందుల సురేష్, ఆకునూరి రవి, ఆకునూరి సాంబయ్య, జన్ను అఖిల్, ఒడ్డెపల్లి ఆనందం, ఏకెళ్ళి పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి మాస కళ్యాణం



**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, బీరవెల్లి రామ్మూర్తి, సోమా రవి, వాసా కృష్ణ, శీలా శంకర్, ఇల్లెందుల నవీన్, అంతటి శ్రీను, ఓరుగంటి శేఖర్, ధరూరి రాఘవాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలి





**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని 44వ వార్డులో గురువారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 100 రోజుల పట్టణ ప్రగతి లో భాగంగా స్వచ్ఛ సూర్యాపేట అవగాహన కార్యక్రమం వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హన్మమంతరెడ్డి, తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇంటివద్దకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ కు ఇవ్వాలని అన్నారు. వార్డు నుండి ఇంటి పన్నులు 100శాతం వసూలు అవుతున్నాయని అన్నారు. వార్డులో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్య కార్మికుల పనితీరు బాగుందని గత ఐదేళ్ల నుండి సహకరిస్తున్న సిబ్బంది కి అభినందనలు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని వృధా చేయ వద్ద ని అన్నారు. పొదుపు సంఘాలలో రుణాలు తీసుకుని వ్యాపారాలు చేస్తున్న వారు ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ కిరణ్, డీఇ సత్యా రావు, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఇ తిరుమలయ్య, ఆర్ఐలు గౌసుద్దిన్, ఇండ్ల మనోజ్, యాదగిరి, మెప్మా స్వేత, శివప్రసాద్, సయ్యద్ సమి, హరితహారం సిబ్బంది, ఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓ మనిషి

మంచితనాన్ని మంటకలిపి పైకం వెనకాల పరుగెత్తి పరుగెత్తి అలసిపోయి కట్టెల పాన్పుపై ఆదమరిచి కనురెప్పలు అర్పి నిద్రపోతున్న ఓ మనిషి..!

నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
నీ బంధుగణంకోసం, నీ రక్తసంబంధం కోసం,
నీ వాళ్ళ కోసం కుళ్ళు,కుతంత్రాలు చేసి
కూడబెట్టిన నీ పైకంపై దేగలా వాలారే తప్ప..
ఒక్కరు కూడా నీ దారిదాపుల్లోకి రాలేదు..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
సంపాదించు కోవాల్సింది కేవలం ఆస్తి అంతస్తులు
మాత్రమే కాదు నలుగురు మిత్రులనికూడా అని
మరవకు ఓ మనిషి..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
బందుజనం స్మశానం వరకు వస్తే..
తలపై రూపాయి నాణెం ఒంటిపై తెల్లని వస్త్రం
నోట్లో గుప్పెడు బియ్యం నీతో కలిసి బూడిద
అయితాయే తప్ప నీతో కలిసి రావు ఒక్క
నీ మంచితనం తప్ప అది తెలుసుకో ఓ మనిషి..!
నీ చివరి అంతిమ యాత్రలో నిన్ను మోయడానికి
నేను అంటే నేను పోటీపడాలి అలా బ్రతుకు
ఓ మనిషి..!
నీకు చేతనైతే నలుగురికి సాయంచేయి, కానీ
కీడుమాత్రం చేయకు ఓ మనిషి..!
పెన్ను రాయను అని మొరాయిస్తున్న నిష్ణాతులైన
మహనీయుల, అనుభవజ్ఞుల మాటలను
సిరాగా నింపి..జలజల రాలుతున్నా మధురమైన అక్షరాలను
కవిత రూపంలో మీ ముందు పెట్టాను.తప్పులు
ఉంటే మంచి మనసుతో మన్నిస్తారని ఆశిస్తూ..



మంజుల పత్తిపాటి,
మాజీ డ్కెరెక్టర్,
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ,
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం
9347042218

## సమయానికి వైద్య సలహా అతిముఖ్యం

**- డాక్టర్ ఊడుగుల సురేశ్, ఎండీ జనరల్ ఫిజీషియన్**



ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఆరోగ్యంగా ఉండాలంటే.. అవగాహన, జాగ్రత్త, సమయానికి వైద్య సలహా ఇవే ప్రతిఒక్కరికీ రక్షణ కవచమే కాదు అతి ముఖ్యం కూడా. భారీ వర్షాల వల్ల నీరు ఎక్కువగా నిలిచి ఉండిపోవడం వల్ల పరిసరాల్లో దోమలు పెరిగే చాన్సెస్ ఉంటాయి. ఈ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వస్తాయి. రాత్రివేళ కాటేసే 'అనోపెలీస్' దోమ వల్ల మలేరియా వస్తుంది. డెంగ్యూ మాత్రం పగటి పూట కాటేసే 'ఏడిస్' దోమ వల్ల వస్తుంది. డెంగ్యూలో ప్లేట్లెట్ కౌంట్ తగ్గిపోవచ్చు. ఇది గమనించకుండా వదిలేస్తే పరిస్థితి విష మించొచ్చు. ఇక డెంగ్యూ అంటే జ్వరం మాత్రమే కాదు. అది ప్రమాదకరంగా మారే చాన్స్ కూడా ఉంది. ప్లేట్లెట్ల స్థాయి గమనించడం, నీళ్లు తాగడం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా దోమల వల్ల కలిగే వ్యాధుల గురించి గుర్తెరిగి.. దోమలు రాకుండా దోమల తెరలు ఇంటి లోపల అమర్చుకోవడం ఉత్తమం

## రుక్మాపూర్ సైనిక్ విద్యార్థుల ప్రతిభ

**- ఛాంపియన్ షిప్ అథ్లెటిక్స్ పోటీల్లో**

**వేద న్యూస్, చొప్పదండి :**



ప్రాంతీయ క్రీడా పాఠశాల కరీంనగర్ మైదానంలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ మరియు సీనియర్ మెన్ అండ్ విమెన్ ఛాంపియన్ షిప్ అథ్లెటిక్స్ పోటీలు సోమవారం రోజు జరిగిన పోటీలు జరిగాయి. ఈ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల/కళాశాల రుక్మాపూర్ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు గెలచు కొన్నారు. అందులో అండర్ -18 విభాగం జి. గణేష్ ఇంటర్ సెకండ్ ఇయర్ 100 మీ ప్రథమ స్థానం, అరవింద్ రెండో స్థానం, అండర్-14 విభాగం విశ్వ (8వ) లాంగ్ జంప్ ప్రథమ స్థానం, సాయి వర్షిత్ 60 మీ. ప్రథమ స్థానం, చరణ్ రెండో స్థానం, అండర్ -16 విభాగం జె. అభిలాష్ ఇంటర్ రెండో సంవత్సరం 60మీ ప్రథమ స్థానం, హెూంరాజ్ 400మీ ప్రథమ స్థానం, 200మీ ప్రథమ స్థానం నవదీప్ 600మీ ప్రథమ స్థానం, వేణు కృష్ణ ద్వితీయ స్థానం, అండర్-14 విభాగం గౌతమ్(8వ) 60మీ జంప్ ద్వితీయ స్థానం, అండర్-16 విభాగం రోషన్ సెకండ్ ఇయర్ 3 కిమీ ప్రథమ స్థానం, హరీష్ ద్వితీయ స్థానం పొంది బంగారు మరియు రజత పతకాలు గెలుపొందారు. ఈ విద్యార్థులు ఆగష్టు 3వ తేదీన, జవహర్ లాల్ నెహ్రు స్టేడియం, హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలైన విద్యార్థులను, పి డి ఇనోక్ బాల సుందర్ రావు, పిఈటీ సుమన్, దేవేందర్, అధ్యాపకులను పాఠశాల డైరెక్టర్ కె సి రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి, శ్రీనివాస్ ఎస్విపి, ప్రమోద్ రాజు జెవిపి, హౌస్ మాస్టర్స్, క్లాస్ టీచర్స్ ను అభినందించారు.

# రేవల్లే గ్రామానికి ఆదర్శ పాఠశాల బస్సు

**వేద న్యూస్, చొప్పదండి :**




మండల పరిధిలోని రేవల్లే గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చెరువుతో ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు గ్రామానికి వస్తుందని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నల్లల అఖిల్ తెలిపారు. విద్యార్థులు గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్సరాల పాటు తమ రేవల్లే గ్రామం నుండి రాగంపేట వరకు కాలినడకన సైకిళ్లపై వెళ్లి ఆర్టీసీ బస్సు ఎక్కవాల్లమని అన్నారు. నాడు ఆర్టీసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని అన్నారు. తమ గ్రామం నుండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు వివరించగానే వారు తక్షణమే ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి రేవేల్లె గ్రామం వరకు బస్సును నడిపిస్తున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని అన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లల అఖిల్, పలువురు గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి



**వేద న్యూస్, బోయిని పల్లి :**

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ఇందిరా మహిళా కింద బోయినపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర్ గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన ఎరువుల విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే 3 దుకాణాలు ప్రారంభించామని వివరించారు.ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగు తున్న ఎరువులు,పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ నిషేధంపై అవగాహన

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

రాజన్న సిరిసిల్ల పట్టణంలోని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, జిల్లా ఆధ్వర్యంలో సహస్ర జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ ఆదేశాలతో ర్యాగింగ్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని, విద్యా సంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరమని, ర్యాగింగ్ కారణంగా బాధిత విద్యార్థులు అనేక మనోవేదనలు అనుభవించి, కొంతమంది తాముచదువు కొనసాగించలేని పరిస్థితిలోకి వస్తున్నారని అన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులు,అధ్యాపకులు మరియు ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎక్కడైనా ర్యాగింగ్ జరిగితే వెంటనే సంబంధిత అధికారులు, పోలీసులకు తెలియజేయాల్సిందిగా కోరారు. ఈ అవగాహన సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గెంట్యాల భూమేష్ మరియు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది



**వేద న్యూస్, సూర్యపేట ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద గురువారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయ మని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్,ఐఈసీ శింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణు మాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, గుండ శ్రీధర్, డిస్ట్రిక్ ఇంచార్జ కలకోట లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, జెడ్సి మాడుగుల మణికంఠ, ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగం రాము,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, ఇమ్మిడి శ్రీనివాస్, సూరయ్య, దారం వెంకన్న,పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- సీపీ సన్ ప్రీత్ సింగ్**

**వేద న్యూస్, నెక్కొండ :**

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సీపీ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాల ంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు.

ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

# జాగ్రత్తలే రక్షణ కవచం

మొదటి పేజీ తరువాయి

తమకు ఫీవర్ వచ్చినా ఇంట్లోనే మందులు వేసుకుంటూ వేచి చూస్తారు. కానీ, ఇది చాలా ప్రమాదకరం. ఫీవర్ రెండు రోజులకు మించినపుడు, 101 డిగ్రీల కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు, దగ్గు, వాంతులు, విరోచనలు ఎక్కువగా (రోజుకు 10-15 సార్లు) ఉన్నపుడు, నోరు ఎండిపోవడం, మూత్ర విసర్జన తగ్గిపోవడం వంటి డీహైడ్రేషన్ లక్షణాలున్నప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అలా చేయడమే మీ ఆరోగ్యానికి మంచిది. లేదంటే అనారోగ్యాన్ని మీరే కొని తెచ్చుకున్నట్టవుతుంది.

**ఇవీ.. ఫీవర్ లక్షణాలు**

అసలు తమ హెల్త్ ఎలా ఉంది? అనేది తెలుసుకోవడానికి ఈ లక్షణాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలి. ఫీవర్ ఎలా వస్తోంది? వేడి ఎప్పుడెప్పుడు పెరుగుతోంది? అనే దానిని బట్టి మూలాన్ని అర్థం చేసుకోవచ్చు. ఉదాహరణకు సాయంత్రమయ్యే సరికి ఫీవర్ పెరగడం, వణకటం, చెమటలు వస్తుంటే.. మలేరియా కావొచ్చు. తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు, తలనొప్పి ఉంటే డెంగ్యూ కావొచ్చని గుర్తుంచుకోవాలి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు వస్తుంటే 'సీజనల్' వైరల్ ఫీవర్ కావొచ్చు. ఇక టైఫాయిడ్ అయితే, జ్వరం, కడుపులో అసౌకర్యం, అలసట వంటివి కనిపిస్తాయి ఇవి అనుమానాలు మాత్రమే. కచ్చితంగా తెలుసుకోవాలంటే బ్లడ్ టెస్ట్ చేయించుకోవడం చాలా అవసరం అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. 'చికిత్స కంటే నివారణే మేలు' అనే సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని చెబుతున్నారు.

**యూజ్ మాస్క్ కంపల్సరీ**

ప్రజెంట్ వానాకాలం సీజన్‌లో బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడటం ఉత్తమమే కాదు అవసరమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ బయటకు వెళితే బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే తప్పనిసరిగా చేతులు కడుక్కోవాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఇంటి నుంచే జాగ్రత్తలు మొదలవ్వాలని స్పష్టం చేస్తున్నారు. పిల్లలు, పెద్దలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఫ్లూ టీకాతో పాటు న్యూమోనియా టీకాలు కూడా వేయించాలి.

దోమలు కుట్టకుండా రిపెలెంట్లు ఉపయోగించాలి. దోమ తెరల్లో నిద్రించాలి. నిల్వ నీరు ఉండే ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలి.డ్రై డేను ప్రతిరోజూ పాటిస్తే ఇంకా ఉత్తమమని వెల్లడిస్తున్నారు. నీటిని ఒకే చోట నిలువ ఉండకుండా చూడాలని, అలా జాగ్రత్త వహిస్తే వ్యాధులు దరిచేరవని పేర్కొంటున్నారు.



## నిఘా నీడలో సాయిబాబా టెంపుల్

**వేద న్యూస్,బెజ్జంకి :**

బెజ్జంకి మండల కేంద్రంలోని సాయిబాబా గుడిలో సీసీ కెమెరాలను రాచకొండ శివశైలు తండ్రి తిరుపతి గౌడ్, కరీంనగర్ వాస్తవ్యులు విరాళంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బెజ్జంకి ఎస్ఐ సౌజన్య సీసీ కెమెరాల దాతల బృందంతో కలిసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ సీసీ కెమెరాలు లేని గ్రామాలలో మరియు గుడిలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. ప్రజల సెన్స్ ఆఫ్ సెక్యూరిటీకి సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశంలో ఎవరైనా నేరాలు చేయడానికి భయపడతారని తెలిపారు. 24 గంటలు సీసీ కెమెరాలతో నిఘా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌కు కేసీఆర్ ఆశీర్వాదం

**వేదన్యూస్, హైదరాబాద్:**

తన తనయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వదించారు. గురువారం తన పుట్టినరోజును పురస్కరించుకొని కేటీఆర్ తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులైన కేసీఆర్, శోభమ్మకు కేటీఆర్, శైలిమ పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా నిండునూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కేటీఆర్, శైలిమను కేసీఆర్ దంపతులు ఆశీర్వదించారు.

**హ్యాపీ బర్త్ డే డాడీ :హిమాన్షు**

కేటీఆర్‌కు ఆయన కుమారుడు హిమాన్షు ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'హ్యాపీ బర్త్ డే డాడీ. మీలాంటి తండ్రి నాకు లభించడం నా అదృష్టం. తాతయ్యను మీరు గర్వపడేలా చేసినట్టుగా, నేను మిమ్మల్ని గర్వపడేలా చేయాలని కోరుకుంటున్న. ఎన్ని జన్మలకైనా మీరే నా తండ్రిగా ఉండాలని కోరుకుంటున్న. మీ సైనికుడిగా, మీ స్నేహితుడిగా, మీరు గర్వించదగిన కొడుకుగా ఎప్పుడూ మీ కోసం ఉంటాను. మీరంటే నాకు చాలా చాలా ఇష్టం' అంటూ హిమాన్షు పేర్కొన్నారు.

## 2, 3 తేదీల్లో విజ్ఞాన్ వర్సిటీ స్నాతకోత్సవం



**వేదన్యూస్, హైదరాబాద్:**

విజ్ఞాన్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం, వర్సిటీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ మూడవ, పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ మొదటి స్నాతకోత్సవాలను ఆగస్టు 2, 3 తేదీల్లో సంయుక్తంగా నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగభూషణ్ తెలిపారు. గురువారం ఏపీలోని వడ్లమూడి విజ్ఞాన్ వర్సిటీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 2న జరిగే స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, గౌరవ అతిథులుగా హైదరాబాద్‌లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, లిటిల్ మ్యూజీసియన్స్ అకాడమీ ఫౌండర్ కొమండూరి రామాచారి, 3న జరిగే స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఐఐఎం రాయ్‌పూర్ మాజీ డైరెక్టర్ రామ్‌కుమార్ కాకాని, గౌరవ అతిథిగా విజయవాడలోని ఆర్ఆర్ స్పోర్ట్స్ ఫౌండర్ గల్లా రాధారాణి హాజరుకానున్నట్టు తెలిపారు.స్నాతకోత్సవాల సందర్భంగా 3వేల మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు, వివిధ రంగాల్లో సేవలందించిన నలుగురికి గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేయనున్నట్టు వెల్లడించారు.

## బకాయిల చెల్లింపు నోటీసులపై స్టే..

**వేదన్యూస్, హైదరాబాద్:**



విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులకు సంబంధించిన అదనపు చార్జీల బకాయిలు రూ.179 కోట్లు చెల్లించాలని రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌కు కేంద్ర విద్యుత్తు నియంత్రణ కమిషన్ (సీఈఆర్సీ) ఇచ్చిన నోటీసుపై హైకోర్టు స్టే విధించింది. అయితే విద్యుత్తు సరఫరాలో తేడా వల్ల విధించే తాజా చార్జీలను చెల్లించాలని చెప్పింది. విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గులను సమన్వయం చేస్తూ గ్రిడ్‌కు అదనపు వి ద్యుత్తు అందించినందుకు రూ.179 కోట్లు బకాయిలు చెల్లించాలని సీఈఆర్సీ సుమో టో ఆదేశాలు ఇవ్వడాన్ని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ హైకోర్టులో సవాలు చేశాయి. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్‌సింగ్, జస్టిస్ పీ శ్యాంకోశీతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ న్యాయవాది శ్రీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, రెగ్యులేటరీ నిబంధనలు 2024 సెప్టెంబర్ 16 నుంచి అమల్లోకి వచ్చాయని, అంతకుముందున్న బకాయిలు కూడా చెల్లించాలని నోటీసు ఇవ్వడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. ఇదేతరహా నోటీసుల అమలును నిలిపివేస్తూ ఇటీవల కేరళ, మద్రాసు హైకోర్టులు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చాయని గుర్తుచేశారు.వాదనల తర్వాత ధర్మాసనం.. రూ.179 కోట్ల పాత బకాయిల చెల్లింపునకు సంబంధించిన నోటీసు అమలును నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

## తెలంగాణకు అన్యాయం జరిగితే సహించం

**వేదన్యూస్, హైదరాబాద్:**



హైదరాబాద్‌లో ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో శనివారం బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సదస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ కీలకోపన్యాసం చేస్తారని చెప్పారు.హైదరాబాద్ తెలంగాణభవన్‌లో గురువారం ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రారంభ సదస్సులో హరీశ్‌రావు, మధ్యాహ్నం సెషన్‌లో జగదీశ్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్ హాజరవుతారని తెలిపారు. ముగింపు సందర్భంగా కేటీఆర్ కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. సదస్సులో ప్రతినిధులతో బనకచర్లపైనే ప్రధానంగా చర్చిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే 50 బీఆర్ఎస్వీ బృందాలు యూనివర్సిటీలు, వివిధ కాలేజీల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి సదస్సుపై అవగాహన కల్పిస్తున్నాయని చెప్పారు.5 లక్షల కరపత్రాలు ముద్రించామని, విద్యార్థులను కలిసి బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టాన్ని వివరిస్తున్నామని తెలిపారు. శుక్రవారంతో అవగాహన సదస్సులు ముగుస్తాయని శనివారమే రాష్ట్ర సదస్సు ఉంటుందని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన నేతలు ఆ తర్వాత జిల్లాల్లో సదస్సులు నిర్వహించి బనకచర్లతో తెలంగాణకు జరిగే నష్టాన్ని వివరిస్తారని తెలిపారు. చంద్రబాబు, మోదీ, రేవంత్‌రెడ్డి కలిసి తెలంగాణ నీటి వనరులను కొల్లగొడుతున్న తీరును వివరిస్తామని వెల్లడించారు.

**తెలంగాణకు అన్యాయం జరిగితే సహించం: మాజీ ఎమ్మెల్యే గాదరి**

తెలంగాణకు అన్యాయం జరిగితే సహించబోమని, మరో పోరాటానికి బీఆర్ఎస్వీ సన్నద్ధమవుతుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హెచ్చరించారు. గోదావరి నదీజలాలపై ఏపీ సీఎం చంద్రబాబు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర సంస్థలు తిరసరించాయని చెప్పారు. తన గురువుకు తెలంగాణ హక్కులను ధారాదత్తం చేసేపనిలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నిస్తే కేటీఆర్‌పై రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. ఎంత అణిచివేసే ప్రయత్న చేసినా బీఆర్ఎస్ అధినాయకత్వం భయపడబోదని చెప్పారు.

**మా ప్రయోజనాలు ఏపీకి తాకట్టు: బాల్క**

ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ ప్రయోజనాలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. రోజుకో డైవర్షన్ సీమ్‌తో తన పబ్బం గడుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో కుక్కిన పేనుల్లా ఉన్న మహారాష్ట్ర, ఏపీ నేతలు ఇప్పుడు రెచ్చిపోతున్నారని విమర్శించారు. 14 గ్రామాలపై మహారాష్ట్ర, బనకచర్ల ద్వారా తెలంగాణ నీటివాటాపై ఏపీ కన్నేసి పావులు కదుపుతున్నాయని మండిపడ్డారు. పులి లాంటి కేసీఆర్‌ను ఓడించి, జిత్తులమారి నక్కను గెలిపించడం వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం వాటిల్లుతున్నదని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు చిరుమళ్ల రాకేశ్‌కుమార్, ఆంజనేయగౌడ్, నాయకులు ధర్మేందర్‌రెడ్డి, తుంగబాలు, కడారి స్వామియాదవ్, కృష్ణ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073